# పనిష్మెంటు ఐ.పి.సి.100

-ముచ్చర్ల రజనీశకుంతల

అవినాష్ మొహంలో పైశాచికానందం.

ఆశ్చర్యమూ, ఆనందమూ మిళితమైన చిర్నవ్వు అతని పెదాల మీద తొంగి చూస్తోంది.

డ్రెస్సింగ్ మిర్రర్ ముందు నిలబడి అరగంట నుంచీ మేకప్ అవుతున్నాడు. స్ప్రే చేసుకున్నాడు. అద్దంలో తన ప్రతిబింబం కనిపించడం లేదు. మనోజ్ఞ అందం తనని కవ్విస్తూ కనిపిస్తుంది.

ఆ అందం, ఆ ఒంపులూ, సొంపులూ, ఆ వయసు బింకమూ... 'రేయ్...అవినాష్.. యూ ఆర్ లక్కీ...' అంటూ తనని తనే అభినందించుకున్నాడు. వాచీ వంక చూసుకొని కారు కీస్ తీసుకుని, హాలులోకి వచ్చాడు. హాలులో అభిజ్ఞ నిలువెత్తు ఫోటో, ఆ ఫోటోకు పెద్ద దండ వేళాడుతూ అంజలి ఘటిస్తోంది.

'పూర్ అభిజ్ఞ... నా మాట విని ఉంటే... నీకీ చావు తప్పేది కదూ...' మనసులో అనుకున్నాడు అవినాష్.

అభిజ్ఞ చనిపోయి పదిహేన్రోజులు కూడా కాలేదు. దశదిన కర్మ తాలూకు విషాదం, అభిజ్ఞ పుట్టింట్లో వాళ్ల స్మృతి పథం నుంచి తొలగిపోలేదు కూడా.

అవినాష్ మాత్రం ఆ విషాదాన్ని మరిచిపోయాడు. ఎందుకంటే... ఆ విషాదానికి మూలం తనే.

తనే అభిజ్ఞను చంపేశాడు.

ప్రపంచంలో జరిగే అతి సాధారణమైన గ్యాస్ స్టౌ మరణాల్లోకే అభిజ్ఞ మరణమూ ఓ మిస్టరీగా ముగిసిపోయింది.

భర్తకు పాలు తీసుకురావడానికి కిచెన్‌లోకి వెళ్లి, గ్యాస్ స్టౌను లైటర్‌తో వెలిగించబోయి, స్టౌ పేలి... మరణించింది.

ఇది అవినాష్ కథనం.

అతనికి తెలుసు అసలు అదెలా జరిగిందో...?

పదిహేను రోజులు వెనక్కి వెళ్తే...

★★★

"అభిజ్ఞ... ఇప్పటికైనా మించి పోయిందేమీ లేదు. నా మాట విను..." అన్నాడు ఆమె నుంచి విడివడుతూ.

అర్థరాత్రి పదకొండు దాటింది.

రెండు గంటల్నుంచీ అభిజ్ఞను కన్విన్స్ చేయాలని ప్రయత్నిస్తున్నాడు. అయినా అభిజ్ఞ కన్విన్స్ అవ్వడం లేదు. పైగా ఆవేశంతో రొప్పుతోంది.

"మీకసలు బుద్ధి ఉండే మాట్లాడుతున్నారా? మీరు...మీరు మనోజ్ఞను పెళ్లి చేసుకోవడమేంటి? అదీ నేను బ్రతికుండగానే...

"అందుకే నువ్వు చచ్చిపోకూడదనే, నాకు విడాకులు ఇవ్వమంటున్నాను. నువ్వు నాకు విడాకులు ఇస్తే నేను చట్టరీత్యా మనోజ్ఞను పెళ్లి చేసుకోవచ్చు. మీ నాన్నకా నువ్వూ, మనోజ్ఞా ఇద్దరే సంతానం. మనోజ్ఞ తాలూకు కట్నం డబ్బు కూడా మనకే వస్తుంది. ఆలోచించు అభిజ్ఞా! దాదాపు పదిహేను లక్షలు. పైగా మనోజ్ఞ నీ చెల్లెలే. మీరిద్దరూ హాయిగా ఉండొచ్చు..."

అభిజ్ఞ మొహం అసహ్యంతో నిండిపోయింది.

"ఛీ...ఇంత నీచంగా ఎలా ఆలోచిస్తున్నారు? అయినా నేను మీకెందుకు విడాకులివ్వాలి? అప్పుడే నా మీద ఇష్టం చచ్చిపోయిందా? రేపు పెళ్లయ్యాక తన మీద మోజు తగ్గాక మనోజ్ఞను కూడా ఇలానే విడాకులివ్వమంటారు. మరొకర్ని పెళ్లి చేసుకుంటారు. మీ ధనదాహానికి నేను బలైె, నా చెల్లెల్ని బలిపశువును చేయడానికి సిద్ధంగా లేను..." స్థిరంగా చెప్పింది అభిజ్ఞ.

"అభిజ్ఞా... నువ్విలా మాట్లాడితే నీ ఖర్మ... ఏదో విధంగా నేను మనోజ్ఞను పెళ్లి చేసుకోగలను" క్రూరంగా అన్నాడు అవినాష్.

"నేను రేపే మనోజ్ఞకీ విషయం తెలియజేస్తాను. ఇప్పటిదాకా మీరేదో మంచి వాళ్లనే భ్రమలో ఉన్నారు మా వాళ్లు..." ఏడుస్తూ అంది అభిజ్ఞ.

భార్య వంక ఓసారి చూసి...పగలబడి నవ్వి...నవ్వీ...ఆమె తలమీద చేయేసి... "ఏదో సరదాగా ఆట పట్టిద్దామని అంటే ఏడుస్తావేంటి. కొంప దీసి నమ్మేసావా ఏవిటి?" అన్నాడు తన ఫీలింగ్స్ అప్పటికప్పుడు మార్చేసి.

"సరదాగానా?" అనుమానంగా అడిగింది భర్త మొహంలోకి పరిశీలనగా చూస్తూ.

"లేకపోతే నిజంగానా? మనోజ్ఞ ఎవరనుకున్నావు...నాకు బిడ్డ లాంటిది...."

"నిజమా?" అభిజ్ఞ గొంతు వణికింది.

"అవును...ఏదో సరదాగా నీ రియాక్షన్ చూద్దామని..."

"ఇంకెప్పుడు ఇలాంటి ప్రాక్టికల్ జోక్స్ వేయకండి" అంది మొగుడ్ని అల్లుకుపోతూ అభిజ్ఞ.

అది ప్రాక్టికల్ జోక్ కాదని, తన చావుకు ప్రాక్టికల్ రిహార్సిల్స్ అని తెలియదు.

★★★

ఆ మరుసటిరోజు అభిజ్ఞ బాత్రూంలో దూరడం గమనించి కిచెన్‌లోకి వెళ్లి గ్యాస్ ఓపెన్ చేశాడు. తలుపు దగ్గరగా వేశాడు.

గ్యాస్...మెల్లిమెల్లిగా లీ...క...వు...తోం...ది.

"అభీ...తలనొప్పిగా ఉంది. కాస్త కాఫీ కలిపి తెస్తావా?" హాలులో నుంచి అరిచాడు అవినాష్.

అప్పుడే బాత్రూంలో నుంచి వచ్చిన అభిజ్ఞ గబగబా డ్రెస్ వేసుకొని "ఒక్క నిమిషం..." అంటూ కిచెన్‌లోకి వెళ్లింది.

ఏదో స్మె...ల్...

గ్యాస్ లీకవుతోన్న స్మె...ల్...

"ఏవండీ...ఏదో స్మెల్...కిచెన్‌లోంచి అరిచింది అభిజ్ఞ!

అప్పటికే కిచెన్ డోర్ క్లోజ్ చేసి, మెయిన్ ఆఫ్ చేశాడు.

ఇల్లంతా చీకటి.

"ఏవండీ...కరెంట్ పోయినట్టుంది. పైగా గ్యాస్ లీకయింది..." అంటూ ఆ చీకటిలో తడుముకుంటూ డోర్ దగ్గరకి వచ్చింది.

అప్పటికే గ్యాస్ ఆ గది నిండా నిండుకుంది. డోర్ లాగినా రాలేదు.

ఏదో అనుమానం. ఆ అనుమానం మాటల ద్వారా ఆమె గొంతు నుంచి బయటకు రాకుండానే మెయిన్ వేశాడు అవినాష్.

పెద్ద శబ్దం...

గ్యాస్ స్టౌ పేలింది...మంటలు...

"అభిజ్ఞా...!" అంటూ కిచెన్‌లోకి పరుగెత్తుకొచ్చాడు అయిదు నిమిషాల తర్వాత అవినాష్.

***

తనకు కాఫీ తీసుకురావడానికి కిచెన్‌లోకి వెళ్లి లైటర్‌తో గ్యాస్ ముట్టిస్తూ ప్రమాదవశాత్తు మరణించిందని అందర్నీ నమ్మించాడు.

తన 'లా' తెలివితేటలను ఆ విధంగా ఉపయోగించి, అభిజ్ఞ అడ్డు తొలగించుకున్నాడు.

అభిజ్ఞ తల్లిదండ్రుల దృష్టిలో అవినాష్ మంచివాడు. భార్య చనిపోయినప్పుడు ఆమెతోపాటు చితిలో తనూ కాలిపోతానని పరుగెత్తాడు.

అలాంటి ఉత్తముడికా ఇన్ని కష్టాలు? అంటూ వాళ్లు బాధపడ్డారు కూడా.

అతనికి లైన్ క్లియరైంది.

'లా' పూర్తి చేసి అప్రెంటీస్‌గా మరో లాయర్ దగ్గర పని చేస్తోన్న తన మరదలు మనోజ్ఞని ట్రాప్‌లోకి లాగడమే ఇప్పుడతని టార్గెట్.


సరిగ్గా ఇలాంటి ప్రయత్నంలో ఉండగానే అభిజ్ఞ చనిపోయి పదిహేను రోజులు కూడా గడవకుండానే, మనోజ్ఞ నుండి పిలుపు వచ్చింది అవినాష్‌కు.


మనోజ్ఞ తల్లిదండ్రులు అభిజ్ఞ చితాభస్మం కాశీలో కలుపుతామని స్వయంగా బయల్దేరారు.

ఇంట్లో తనొక్కర్తినే అని, రమ్మని ఇన్వయిట్ చేసింది.

ఎగిరి గంతేశాడు అవినాష్.

***





## స్నేహమే ఆరోప్రాణం

హైదరాబాద్ పేరు చెప్పగానే చార్మినార్, గోల్కొండ, హుస్సేన్‌సాగర్, నోరూరించే బిర్యానీ గుర్తుకొస్తాయందరికీ. అందాలతార ప్రియాంకాచోప్రాకి కూడా హైదరాబాదీ బిర్యానీ అంటే ఇష్టంట. ఎప్పుడు హైదరాబాద్ వచ్చినా బిర్యానీ తినకుండా వెళ్లనంటోంది. 'ఎప్పుడూ నవ్వుతూ, నిజాయితీగా ఉండే అబ్బాయిల్ని తాను అభిమానిస్తానంటోంది. కథక్ నృత్యం చేయడం తనకి ప్రాణం అని చెప్పే ప్రియాంకా స్నేహానికి ప్రాణం ఇస్తుంది. ప్రేమ జీవితంలో ప్రధానమైనది అని చెబుతోంది ప్రియాంకాచోప్రా.

"మనూ...నీ నుంచి ఇలాంటి ఇన్విటేషన్‌ని ఎక్స్‌పెక్ట్ చేయలేదు. నిజం చెప్పాలంటే పెళ్లి చూపుల్లో కూడా నాకు నువ్వే వచ్చావు. కానీ, ముందు పెద్దమ్మాయి పెళ్లి అంటూ, నా గొంతు నొక్కి పెట్టి మీ అక్కతో పెళ్లి చేశారు. బ్యాడ్ లక్...తనూ నన్ను మోసం చేసి వెళ్లిపోయింది. పోనీలే....అంతా మన మంచికే...నేను లాయర్‌ని, నువ్వూ లాయర్‌వే... నీ అప్రెంటీస్ అయిపోవస్తుందనుకుంటా... ఇద్దరం కలిసి ప్రాక్టీస్ చేద్దాం. మీ అక్క గుర్తుగా నువ్వు నా గుండెల్లో ఉంటావు...." అన్నాడు మనోజ్ఞను దగ్గరకు లాక్కుంటూ ప్రేమ టిగ్గా!

"థాంక్యూ బావా...అక్క తిరిగిన ఆ ఇంట్లో, అక్క పంచుకున్న నీతో నా జీవితాన్ని పంచుకుంటున్నందుకు నాకూ హేపీగానే ఉంది. కొన్ని విషాదాలు తొందరగా మరిచి పోవాలి. అందుకోసం మరికొన్ని ఆనందాలను సృష్టించుకోవాలి. తప్పుగా అనుకోకపోతే, బరితెగించి పోయానని నువ్వు ఫీలవ్వకపోతే ఈ రాత్రి నీ బాధకు నేను ఓదార్పునవుతాను బావా...." అంది అతన్ని హత్తుకొని.

అంతే... ఆ అవకాశాన్ని జారవిడుచుకోవడానికి అవినాష్ సిద్ధంగా లేడు. ఆ మరుక్షణమే అతనిలోని స్వార్థపరుడు నిద్రలేచాడు. తనకు తానై వచ్చిన ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటే చాలు..

***

"అయిదు నిమిషాలపాటు అతని చేష్టలు భరించి...


"బావా...ఏంటిది..." అంది అతడ్ని నెట్టివేస్తూ మనోజ్ఞ.

"ప్లీజ్! ఇంతదాకా వచ్చాక నన్నిక ఆపే ప్రయత్నం చేయొద్దు..." అంటూ ఆమె అచ్ఛాదనలు తొలగించే ప్రయత్నం చేయసాగేడు అవినాష్. ప్రతిఘటిస్తోంది మనోజ్ఞ.

అప్పటివరకూ సహకరించి ఇప్పుడు ప్రతిఘటిస్తోన్న మనోజ్ఞ వంక ఆశ్చర్యంగా చూస్తూనే రెచ్చిపోతున్నాడు అవినాష్.

తనని రెచ్చగొట్టి ఇప్పుడిలా ప్రతిఘటించే సరికి తట్టుకోలేక పోతున్నాడు.

"వదలండి బావా..." అంటూ పెనుగులాడుతోంది మనోజ్ఞ.




"అదేంటి మనూ...నువ్వేగా నన్ను రమ్మన్నావు....ఇప్పుడిలా నీకు భావ్యం కాదు...ప్లీజ్...మంచి మూడ్‌లో ఉన్నాను..." అంటూ ఆమెను ఆక్రమించుకునే ప్రయత్నం చేయసాగాడు.

ఆమె ఆ ప్రయత్నాన్ని అతి తీవ్రంగా ప్రతిఘటిస్తోంది. ఆమె ప్రతిఘటించిన కొద్దీ అతను రెచ్చిపోతున్నాడు.

ఆ ప్రయత్నంలో మనోజ్ఞ చీర చిరిగింది. బ్లౌజు చిరిగింది. బొట్టు చెదిరింది.

ఆమె మంచానికి అటువైపు పరుగెత్తింది.

అవినాష్‌ని క్రూరమృగం విజృంభించింది.

విచక్షణ కోల్పోయేడు.

సరిగ్గా అప్పుడే ఊహించని విధంగా, పరుపు కింద నుంచి పదునైన చాకు తీసింది మనోజ్ఞ.

వేగంగా తనే అవినాష్ దగ్గరకెళ్లి, అతని శరీరం మీద చాకుతో కసిదీరా పోట్లు పొడిచింది.

"మ...నో...జ్ఞా..."

అవినాష్ తేరుకున్నాడు. అప్పటికే ఆలస్యమైంది.

ఒకటి...రెండు...మూడు...అలా కత్తిపోట్లు అతని శరీరంలో దిగబడుతూనే ఉన్నాయి.

అతని ప్రాణం గాలిలో కలిసిపోవడానికి క్షణాల వ్యవధి కూడా లేదు.

"మనోజ్ఞా..."

"యస్...మనోజ్ఞనే...అక్కయ్యను నువ్వు చంపినందుకు ఇది నేను వేసే శిక్ష. ప్రాక్టికల్ జోక్..." అని చెప్పి, "నీ మనసులోని కుళ్లును నువ్వు బయటపెట్టడం అక్కయ్య నాకు ఉత్తరం ద్వారా తెలియజేసింది. ఆ తరువాత ఆమె మరణము నాకు అనుమానాన్ని కలిగించింది. లాయర్‌గా నిర్దోషులను రక్షించాల్సింది పోయి, కట్టుకున్న భార్యనే చంపి నీ తెలివితేటలతో ఆ కేసునే తారుమారు చేశావు కోర్టు నీకు చట్టప్రకారం శిక్ష విధించే అవకాశం లేకుండా పకడ్బందీగా ప్లాన్ చేశావు. అందుకే....ఆ నేరంలో నీకు పడని శిక్షను, నిన్ను ఈ నేరానికి ఉసిగొల్పి శిక్ష విధిస్తున్నా...చచ్చాక నా అక్క...అదే నీ భార్య దగ్గరకి వెళ్లి క్షమాపణ చెప్పుకో...

ఐ.పి.సి. సెక్షన్ 100 కింద 'నా శీల రక్షణ' కోసం నిన్ను చంపడం నేరం కాదు. నువ్వు శిక్ష తప్పించుకున్న ఆ నేరానికి ఈ శిక్షే నీకు సరైనది.... చావు....రాస్కెల్..." అంటూ మరో పోటు పొడిచింది కసిగా.

అతని ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.

అరగంట తర్వాత తనని రేప్ చేయబోయిన తన బావని తన శీలరక్షణ కోసం చంపాల్సి వచ్చిందంటూ స్టేట్‌మెంట్ ఇచ్చింది మనోజ్ఞ పోలీసు స్టేషన్‌లో.

★